నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | శుక్రవారం 4-6-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 255 | పేజీలు: 4 | వెల: రూ.1/-

మొబైల్ ఐసీయూ బస్సులు ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , జూన్ 3మొబైల్ ఐసీయూ బస్సులను మంత్రి కేటీఆర్ గురువారం ట్యాంక్‌బండ్‌పై ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ మొబైల్ బస్సులను అందించిన లార్డ్స్ చర్చికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ లాంటి పరిస్థితుల్లో మెడికల్ యూనిట్ బస్సుల ప్రారంభం సంతోషంగా ఉందన్నారు. తొలి విడుత రాష్ట్రంలో 30 బస్సులను ప్రారంభించినట్లు కేటీఆర్ వెల్లడించారు. కొవిడ్ వల్ల ఆరోగ్య సిబ్బంది గొప్పతనం అందరికీ తెలిసిందన్నారు. దేవుడితో సమానంగా హెల్త్‌కేర్ వర్కర్లను చూస్తున్నారని పేర్కొన్నారు.మెడికల్ యూనిట్ బస్సులో వైద్య సేవల కోసం ఒక డాక్టర్, ఇద్దరు నర్సులతో పాటు 10 బెడ్లు అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వెరాస్మార్ట్ హెల్త్ కేర్ సహకారంతో లార్డ్స్ చర్చి ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో ఉన్న వైద్య సదుపాయాలను కేటీఆర్ పరిశీలించారు.

ఒలింపిక్ అథ్లెట్ల జెర్సీలను ఆవిష్కరించిన కేంద్ర క్రీడామంత్రి

న్యూఢిల్లీ, జూన్ 3 వచ్చే నెలలో టోక్యోలో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల కోసం భారత అథ్లెట్లు సన్నద్ధం అవుతున్నారు. ఇవాళ కేంద్ర క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజూ భారత బృందానికి సంబంధించిన జెర్సీలను ఆవిష్కరించారు. అథ్లెట్ల కోసం బ్లూ, వైట్ కలర్ జెర్సీలను రూపొందించారు. ఇక మహాక్రీడల్లో పాల్గొనే సపోర్ట్ స్టాఫ్‌కు కూడా ప్రత్యేక సూట్లను డిజైన్ చేశారు. అంతకముందు ప్రధాని మోదీతో కేంద్ర మంత్రి రిజిజు సమీక్ష భేటీని నిర్వహించారు. ఒలింపిక్స్ కోసం అథ్లెట్ల ప్రిపరేషన్ లాంటి అంశాలను చర్చించారు. క్రీడాకారులకు మంచి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చినట్లు మంత్రి రిజిజు తెలిపారు.

యాస్ తుఫాన్‌తో ఒడిశాకు రూ. 610 కోట్ల నష్టం..

భువనేశ్వర్, జూన్ 3: యాస్ తుఫాన్ కారణంగా రాష్ట్రంలో రూ. 610 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఒడిశా ప్రభుత్వం తెలిపింది. గురువారం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టం, పునరుద్ధరణ పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సహాయ కమిషనర్ ప్రదీప్ కే జెనా రాష్ట్రంలో తుఫాన్ మిగిల్చిన నష్టం వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రాణనష్టం జరగొద్దన్న లక్ష్యంతో అధికారులు పనిచేసి విజయవంత మయ్యారని ఆయన పేర్కొన్నారు.

11 వేల గ్రామాలకు చెందిన 60 లక్షల మంది తతుఫాన్ కారణంగా ప్రభావితమయ్యారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 610 కోట్ల మేర ఆస్తినష్టం సంభవించినట్లు జెనా తెలిపారు. ఇందులో రూ. 520 ప్రభుత్వ మౌలిక వసతులకు, 90 కోట్ల మేర వ్యక్తిగత ఆస్తులకు నష్టం జరిగిందని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లోని తీర ప్రాంతాల్లోని సాగు భూముల్లోకి ఉప్పునీటి వరద చేరడంతో రానున్న సాగుకు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితిపై స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ, సెంట్రల్ రైస్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపారు.

చెరువులపై నెటిజన్ల విజ్ఞప్తి.. మేయర్‌కు మంత్రి కేటీఆర్ ఆదేశాలు

హైదరాబాద్ , జూన్ 3పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సూచనలతో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఆరు చెరువులు, బంజారాహిల్స్ రోడ్ నెంబరు-1లోని తాజ్ బంజారా సమీపంలో ఉన్న చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్విట్టర్‌లో పౌరులు లేవనెత్తిన చెరువుల పరిస్థితిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. తగిన పరిష్కారాలు కనుగొనాల్సిందిగా మేయర్, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

అట్లూరి కుమార్ అనే వ్యక్తి సింగిడికుంట లేదా తాజ్ బంజారా చెరువు ఫోటోలను అటాచ్ చేసి మంత్రిని ట్యాగ్ చేసి ట్వీట్ చేశాడు. ప్రస్తుతం చెరువు చుట్టూ ఉన్న పరిస్థితి తెలిపాడు. నీటి ప్రవాహానికి చెరువును, నాలాను శుభ్రపరచడం ఎంతైనా అవసరమని పేర్కొన్నాడు. రత్న రాజ్ అనే మరొక వ్యక్తి గాజులరామారం చెరువుల గురించి తెలియజేస్తూ మంత్రిని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశాడు. చెరువు ఏడాదికేడాది కుచించుకుపోతుందని, చెరువును శుభ్రపరిచి చుట్టూ నడకమార్గాన్ని ఏర్పాటు చేస్తే బాగుందని తెలిపాడు. ఈ సమస్యలపై మంత్రి తక్షణం స్పందించారు.

మంత్రి ఆదేశాలతో జోనల్ కమిషనర్ మమత, గాజుల రామారం కార్పొరేటర్ రావులా శేషగిరితో కలిసి మేయర్ కుత్బుల్లాపూర్‌లోని ఆరు చెరువులను పరిశీలించారు. అనంతరం అక్కడినుండి బయల్దేరి జోనల్ కమిషనర్ ప్రవీణ్యతో కలిసి బంజారాహిల్స్ చెరువును తనిఖీ చేశారు. చెరువులను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చెరువు చుట్టూ నడక మార్గాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు.

5వ తేదీ నుంచే ఉచిత బియ్యం పంపిణీ.. రవాణాలో వేగం పెంచాలి

హైదరాబాద్ , జూన్ 3హైదరాబాద్ : కరోనా, లాక్‌డౌన్ నేపథ్యంలో పేదలకు కడుపునిండా భోజనం అందించాలన్న సదుద్దేశంతో ప్రతి రేషన్‌కార్డుదారుడికి ఉచితంగా 20 కిలోల బియ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నెల 5వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 4వ తేదీ లోగా గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని వేగంగా తరలించాలని చెప్పారు.

ఉచిత బియ్యం పంపిణీపై పౌరసరఫరాల భవన్లో పిడిఎస్ విభాగం అధికారులతో మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కమిషనర్ ఉషారాణి, డిప్యూటీ కమిషనర్ పద్మజ, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ రాజారెడ్డి, పిడిఎస్ డిప్యూటీ మేనేజర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశించిన స్థాయిలో బియ్యం రవాణా జరగడం లేదని, రవాణాలో ఎందుకు జాప్యం జరుగుతోందని మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. వేల కోట్లు ఖర్చు పెట్టి ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయినప్పటికీ రవాణాలో జాప్యం సరికాదన్నారు. ఈ బియ్యం కోసం పేదలు ఎదురు చూడాల్సిన పరిస్థితులు తీసుకురావద్దన్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లతో మాట్లాడి అదనపు వాహనాలను సమకూర్చుకుని రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి కరీంనగర్, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలను జాయింట్ కమిషనర్ పర్యవేక్షించాలని, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలను డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షించాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. ఉచిత బియ్యం పక్కదారి పట్టకుండా అర్హులైన పేదలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఉదయం 6 నుంచి మ. 2 గంటల వరకు ఉచిత బియ్యం పంపిణీ

ఈ నెల 5వ తేదీ నుంచి ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయని మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రేషన్‌షాపుల వద్ద ఎక్కువ మొత్తం లబ్ధిదారులు గుమికూడకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ మహేందర్ రెడ్డికి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి లబ్ధిదారుడికి బియ్యం అందిస్తామని ఎవరూ ఎలాంటి అందోళన చెందకుండా క్రమపద్ధతితో వచ్చి రేషన్ తీసుకోవాలని లబ్ధిదారులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

గన్నీ సంచులను తప్పనిసరిగా విక్రయించాలి

బియ్యం పంపిణీ చేశాక మిగిలిన గన్నీ సంచులను తప్పని సరిగా పౌరసరఫరాల సంస్థకు విక్రయించాలని రేషన్ డీలర్లను మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జూన్‌లో ఉచిత బియ్యం పంపిణీ వల్ల 80 లక్షల గన్నీ సంచులు డీలర్ల దగ్గర మిగిలిపోనున్నాయని, ఈ గన్నీ సంచులను పౌరసరఫరాల సంస్థకు విక్రయించేలా అదనపు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏప్రిల్ నుండి ఒక్కో గన్నీ సంచి ధరను రూ.18 నుండి రూ.21కి పెంచడం జరిగింది. రేషన్ డీలర్లు గన్నీ సంచులను పౌరసరఫరాల సంస్థకు అప్పగించిన తరువాత వారం రోజుల్లో చెల్లింపులు జరపాలని జిల్లా మేనేజర్లను శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు

జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయానికి గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ గుర్తింపు

హైదరాబాద్ , జూన్ 3 హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోమారు గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ గుర్తింపు లభించింది. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(ఉఊఎంఐ)కు ప్రతిష్టాత్మక ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) ఆసియా-పసిఫిక్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నైజేషన్ 2021 విభాగం కింద ఏడాదికి 25 మిలియన్ ప్రయాణికుల కేటగిరిలో గోల్డ్ రికగ్నైజేషన్ దక్కింది. సమర్థవంతమైన ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కు గాను గ్లోబల్ ప్యానెల్ ఈ అవార్డును ప్రకటించింది. ఉఊఎంఐ ఈ అవార్డును అందుకోవడం ఇది వరుసగా నాలుగవసారి.

ఏసీఐ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నైజేషన్ కార్యక్రమం పర్యావరణంపై విమానయాన పరిశ్రమ ప్రభావాన్ని తగ్గించడానికి అదేవిధంగా అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు, పర్యావరణ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహిస్తుంది. ఉఊఎంఐ సీఈవో ప్రదీప్ పానికర్ మాట్లాడుతూ.. స్థిరమైన, సుస్థిర విమానాశ్రయ కార్యకలాపాలను తమ వ్యాపారంలో అంతర్భాగంగా భావిస్తామన్నారు. పర్యావరణ అనుకూలమైన రీతిలో కార్యకలాపాలను నిర్వహించేందుకు తాము ఎల్లప్పుడు కట్టుబడి ఉంటామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

ముహూర్తం ఖరారు.. జూన్ 8న చేరిక!

హైదరాబాద్ , జూన్ 3: మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారయ్యింది. ఈనెల 8వ తేదీన ఈటల కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీలోకి చేరడానికి ముందే ఎమ్మెల్యే పదవికి, టీఆర్ఎస్‌కు ఆయన రాజీనామా చేయనున్నారు. ఈ సంబంధించి శుక్రవారం ఈటల ప్రకటన చేసే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత ఈటల తన అనుచరులతో సమాలోచనలు జరిపారు. అందరి అభిప్రాయాలు తెలుసుకున్న ఈటల బీజేపీలో చేరేందుకు డేట్ ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ ఉమ కూడా కాషాయ కండువ కప్పుకోనున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సమైన జూన్ 2న తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఈటల రాజేందర్ భావించారు. అయితే ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో సమాలోచనలు జరిపేందుకు కొంత సమయం పట్టడంతో ఈ నెల 4న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఈటల నిర్ణయించుకున్నట్టు సమాచారం. తన రాజీనామా అనంతరం జరిగే హుజురాబాద్ ఉప ఎన్నికలో తన సతీమణి జమునను పోటీలో నిలిపే యోచనలో ఈటల ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఇప్పటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైన ఈటల రాజేందర్.. ఆయనతో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, బీజేపీలో చేరితే తనకు లభించే ప్రాధాన్యత ఏంటనే అంశంపై ఆయన చర్చించారు. అయితే, ఈటల ఎలాంటి కండీషన్లు లేకుండానే బీజేపీలో చేరుతున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు.

మరోవైపు రాజీనామా కంటే ముందే ఈటలను సస్పెండ్ చేయాలని టీఆర్ఎస్ భావిస్తోంది. ఈటల వ్యవహారంపై అతితూచి అడుగులు వేస్తున్నారు. భూకబ్జా ఆరోపణలపై ఇప్పటికే మంత్రివర్గం నుంచి ఈటలను తొలగించిన కేసీఆర్? ఇక పార్టీ పరంగా చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ధరణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

మహబూబ్‌నగర్, జూన్ 3: ధరణి పోర్టల్ ద్వారా స్వీకరించిన క్లెయిమ్స్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుంచి తహసీల్దార్లతో ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐదు రోజుల పాటు పూర్తిగా ధరణి పై దృష్టి పెట్టాలని, 7వ తేదీలోగా ధరణి కింద ఉన్న ప్రతి క్లెయిమ్ ను పరిష్కరించేందుకు కృషి చేయాల్సిందిగా ఆదేశించారు.అన్ని పనులకంటే ముందు ధరణి పెండింగ్ దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని చెప్పారు. ధరణి అంశాన్ని రాష్ట్రస్థాయిలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పెండింగ్ సమస్యలు, దరఖాస్తులను పరిశీలిస్తున్నారని తెలిపారు.అందువల్ల వీటి పరిష్కారం పై తహసీల్దారులు ప్రత్యేక దృష్టి నిలపాలని అన్నారు. ధరణి రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనందున తహసీల్దార్లు ప్రతిరోజు 9 గంటలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ మ్యుటేషన్లు, సక్సెషన్లు, దరఖాస్తులు అన్నింటికీ ఒక సమయాన్ని నిర్దేశించుకొని నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తిచేయాలని చెప్పారు. ప్రతి సక్సెషన్ ను పంచనామా నిర్వహించి పరిష్కరించాలని తెలిపారు.

జిల్లాలో ధరణి కింద 2,527 కేసులు ఉండగా వాటన్నింటిని క్లియర్ చేయాలని చెప్పారు. అదేవిధంగా 49 సక్సెషన్ కేసులు ఉన్నాయని వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రొహిబిటెడ్ భూములకు సంబంధించిన అప్లికేషన్ లపై మధ్యాహ్నం లోగా రికార్డులను పరిశీలించి అప్డేట్ చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె. సీతారామారావు, తేజస్ నందలాల్ పవర్, డీఆర్వో కె.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికను ప్రారంభించిన మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్, జూన్ 3: రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని గుర్తించిన సీఎం కేసీఆర్ ఆ దిశగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతినిస్తూ.. వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదికను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరోనా కష్ట కాలంలో కూడా రైతులకు వానాకాలం సాగుకు పెట్టుబడికి ఇబ్బంది లేకుండా ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు.ఈ నెల 15వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అవుతాయని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సకాలంలో అందించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లా వెంకట్రామ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్ చైర్ పర్సన్ ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు నిర్ణయించడానికి నిపుణుల బృందాన్ని నియమించిన కేంద్రం...

న్యూఢిల్లీ, జూన్ 3: దేశంలో కనీస వేతనాలు, జాతీయ ప్రామాణిక వేతనాలను నిర్ణయించేందుకు సాంకేతిక సమాచారం, సిఫార్సులను అందించడానికి నిపుణుల బృందాన్ని నియమిస్తూ కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఉత్తర్వు జారీ చేసింది. ప్రకటన వచ్చిన నాటి నుంచి మూడేండ్ల పాటు ఈ బృందం పని చేస్తుంది.

ఈ బృందంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ డైరెక్టర్ ప్రొ.అజిత్ గుప్తా అధ్యక్షుడిగా, కోల్‌కతా ఐఐఎం ప్రొఫెసర్ తారిక చక్రబర్తి, ఎన్‌సీఏఈఆర్‌కు చెందిన డా.అనుశ్రీ సిన్హా సంయుక్త కార్యదర్శి విభాభల్ల, వీవీజీఎన్ఎల్ఐ డైరెక్టర్ జనరల్ డా.హెచ్.శ్రీనివాస్ సభ్యులుగా ఉంటారు. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ సలహాదారుడు డి.పి.ఎస్.నేగి మెంబర్ సెక్రటరీ గా వ్యవహరించనున్నారు.కనీస వేతనాలు, జాతీయ ప్రామాణిక వేతనాలపై ఈ నిపుణుల బృందం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది. అంతర్జాతీయ ఉత్తమ వేతన పద్ధతులను పరిశీలించి, వేతనాలను నిర్ణయించేందుకు ఓ శాస్త్రీయ ప్రమాణంతోపాటు సరైన విధానాన్ని ఈ బృందం రూపొందిస్తుంది.

రెండు రోజులు ఆలస్యంగా.. కేరళను తాకిన రుతుపవనాలు

తిరువనంతపురం, జూన్ 3:: ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు వచ్చేశాయి. గురువారం ఉదయం రుతుపవనాలు కేరళలో ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. జూన్ 1నే ఇవి రావాల్సి ఉండగా.. ఈసారి రెండు రోజులు ఆలస్యంగా వచ్చినట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ ఎం మోహపాత్ర చెప్పారు. రుతపవనాల రాకతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నట్లు ఆయన తెలిపారు.

గాలి వేగం, వర్షపాత స్థిరత్వం, తీవ్రత, మేఘాలు ఆవరించడాన్ని బట్టి రుతపవనాల రాకను వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసినట్లు ఐఎండీ చెప్పింది. 2020లో 110 శాతం 2019లో 109 శాతం వర్షపాతం నమోదైంది.

చరిత్రలో నేటినిజం

ఖనిజ వనరుల రంగం లో సహకారం అనే అంశం లో భారతదేశానికి, అర్జెంటీనా కు మధ్య అవగాహనపూర్వక ఒప్పందానికి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 3భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ కు, అర్జెంటీనా కు చెందిన మినిస్ట్రీ ఆఫ్ ప్రొడక్టివ్ డెవలప్ మెంటు తాలూకు మైనింగ్ పాలిసీ సెక్రటేరియట్ కు మధ్య సంతకాలు జరుగవలసి ఉన్న అవగాహనపూర్వక ఒప్పంద పత్రాని కి (ఎమ్ఒయు) ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ఖనిజ వనరుల రంగం లో సహకారానికి ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ఎమ్ఒయు మార్గాన్ని సుగమం చేస్తుంది.

లిథియమ్ గనుల తవ్వకం, వాటి తాలూకు లబ్ధి ని పొందడం సహా ఖనిజ వనరుల అన్వేషణ ను, అభివృద్ధి ని, ఖనిజ నిక్షేపాల వెలికితీత ను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన సహకారం; మౌలిక లోహాలు, క్రిటికల్ మినరల్స్, వ్యూహాత్మక ఖనిజాల రంగం లో ఒక సంయుక్త సంస్థ ను ఏర్పాటు చేసేందుకు అవకాశాల ను పరిశీలించడం; సాంకేతికపరమైనటువంటి, విజ్ఞ?న శాస్త్రపరమైనటువంటి సమాచారాన్ని ఒక పక్షాని కి మరొక పక్షం అందించుకోవడం తో పాటు ఆలోచనల ను, జ్ఞ?నాన్ని పరస్పరం ఒక పక్షానికి మరొక పక్షం ఇచ్చి పుచ్చుకోవడం; శిక్షణ, సామర్థ్యాల పెంపుదల వంటివన్నీ ఈ ఎమ్ఒయు ఉద్దేశ్యాల లో భాగం గా ఉన్నాయి. గనుల తవ్వకం సంబంధి కార్యకలాపాల లో పెట్టుబడి ని, అభివృద్ధి ని ప్రోత్సహించడం నూతన ఆవిష్కరణ ల లక్షాన్ని సాధించడం లో తోడ్పడగలుగుతుంది.

నమూనా కౌలుదారీ చట్టం అమలుకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 3: నమూనా కౌలుదారీ చట్టాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ని అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల కోసం జారీ చేయడం జరుగుతోంది. దీని తో ఇప్పటికే అమలు లో ఉన్నటువంటి అద్దె చట్టాల లో రాష్ట్రాల కు/కేంద్ర పాలిత ప్రాంతాల కు వాటికి సరిపడే విధం గా సరికొత్త శాసనాన్ని చేయటానికి గాని, లేదా ప్రస్తుత చట్టాల లో సవరించడానికి గాను వీలు ఏర్పడుతుంది.

దీని ద్వారా దేశ వ్యాప్తం గా ఇళ్ల ను అద్దె కు ఇచ్చేందుకు సంబంధించి చట్ట రూపాన్ని పక్కా గా పునర్ నిర్మించడం లో తోడ్పాటు లభిస్తుంది; దీనితో సమగ్ర వృద్ధి కి మార్గం సుగమం అవుతుంది.

దేశం లో ఇల్లు- కిరాయిదారు ల పరంగా ఓ హుషారైనటువంటి, నిలకడతనం కలిగివుండేటటువంటి, అన్ని వర్గాల ను కలుపుకు పోయేటటువంటి కిరాయి ఇళ్ల నిర్మాణ విపణి ని సృజించడం అనేది నమూనా కౌలుదారీ చట్టం ఉద్దేశ్యం గా ఉంది. దీని తో అన్ని ఆదాయ సమూహాల వారి కోసం అద్దె ఇళ్లు అందుబాటు లోకి రాగలవు; నిరాశ్రయులయ్యే సమస్య కు సమాధానం దొరుకుతుంది. మోడల్ టెనెన్సీ యాక్టు ద్వారా ఇంటి ని బాడుగ కు ఇచ్చే ప్రక్రియ మెల్ల మెల్లగా లాంఛన ప్రాయమైన విపణి లా మారి దానికి సంస్థాగత రూపాన్ని ఇచ్చేందుకు తోడ్పాటు లభించగలదు.

ఖాళీ గా మిగిలివున్నటువంటి ఇళ్ల ను అద్దె కు ఇచ్చేందుకు నమూనా కౌలుదారీ చట్టం వీలు కల్పిస్తుంది. దీని ద్వారా అద్దె ఇళ్ల బజారు ను వ్యాపారం రూపం లో అభివృద్ధి పర్చడం లో ప్రయివేటు భాగస్వామ్యం పెరుగుతుందని, ఫలితం గా భారీగా ఉన్నటువంటి ఇళ్ల కొరత సమస్య ను పరిష్కరించవచ్చున్న ఆశ లు ఉన్నాయి.

హైదరాబాద్ లో ఈటల.. భవిష్యత్ కార్యచరణ ప్రకటన?

హైదరాబాద్ , జూన్ 3బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఢిల్లీ పర్యటన ముగించుకుని హైద్రాబాద్ చేరుకున్నారు. ఢిల్లీలో బీజేపీ నేతలతో పార్టీలో చేరికపై చర్చించిన ఈటల.. పర్యటన ముగించుకుని ఆయన హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఈటలకు ఆయన అనుచరులు, మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. ఈటల రాజేందర్ వెంట మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా ఉన్నారు. వీరివురికి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. రేపు ఈటల మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఢిల్లీ పర్యటన వివరాలు, బీజేపీలో చేరికపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

నాలుగు రోజులపాటు ఈటల ఢిల్లీలోనే గడిపారు. అక్కడ బీజేపీ ముఖ్య నేతలను కలిసి తనకు జరిగిన అన్యాయం, పార్టీలో చేరికపై చర్చరించారు. బీజేపీలో ఈటలు తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆగ్రనాయకత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈటల బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 8 లేదా 9న ఆయన బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈటలతో పాటు పలువురు నేతలు బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది.

కరోనా మరణాల్లో గుండెపోటు కేసులే ఎందుకు ఎక్కువ ఉంటున్నాయి?

హైదరాబాద్ , జూన్ 3కరోనా రోగుల్లో ఇటీవల చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారు. దీంతో కరోనా మరణాల్లో హార్ట్ ఎటాక్ కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో కరోనా బారిన పడ్డ వారిలో ప్రాణభయం పట్టుకుంది. హార్ట్ ఎటాక్ వస్తుందేమోనని కంగారు పడుతున్నారు. అసలు కరోనా రోగులకు హార్ట్ ఎటాక్ ఎందుకు వస్తుంది? భయమే కారణమా? లేక మరో రీజన్ ఏదైనా ఉందా? కరోనాకి, హార్ట్ ఎటాక్ ఏదైనా సంబంధం ఉందా? డాక్టర్లు ఏమంటున్నారు?

'క్లాటింగ్ ఎక్కువైనప్పుడు హార్ట్ ఎటాక్ సంభవించే అవకాశం ఉంది. ఏమీ లేని వాళ్లు కూడా భయపడి చనిపోతున్నారు. కరోనా సోకినప్పుడు చాలామందిలో తక్కువ స్థాయిలో హార్ట్ బీటింగ్ రేటు పెరుగుతుంది. సీరియస్ అయిపోయి సడెన్‌గా హార్ట్ ఎటాక్ వచ్చే పర్సెంట్ చాలా తక్కువ కనుక నాకు వచ్చేస్తుంది అనే ఆందోళనతో ఎక్కువ సమస్యలు తెచ్చుకుంటున్నారు. కొన్ని సమస్యల వల్ల హార్ట్ ఎటాక్ రావొచ్చు. రక్తనాళాలు ఎఫెక్ట్ అయిపోయి హార్ట్ అటాక్ రావొచ్చు. కానీ, అవన్నీ చాలా తక్కువ పర్సెంటేజీలో జరుగుతాయి. కరోనా రాగానే ఆందోళన చెందితే ఇంకా ఎక్కువ ప్రాబ్లమ్స్ వస్తాయి. పాము కరిచిన దానికి వచ్చిన సమస్య కంటే, పాము కరించిందనే భయంతో వచ్చే సమస్యలు వస్తాయి. ఆ భయంతోనే చనిపోతారు. కరోనా వల్ల రక్తనాళాల్లో క్లాట్ పోయి హార్ట్ ఎటాక్ సంభంవించడం కంటే ఎక్కువ నాకు ఏమైనా అయిపోతుందనే ఆందోళనతోనే ఎక్కువమంది ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నారు. దానిపై ప్రజలను చైతన్యపరచాలి' అని ప్రముఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.

'కరోనా రోగులు గుండెపోటుతో కుప్పకూలిపోతున్నారు. కరోనా చిన్న రోగమే అని తెలిసినా బాధితులు ధైర్యంగా ఉండలేకపోతున్నారు. అవగాహన, అధైర్యంతో ప్రాణాలకు ముప్పు. ఒత్తిడి, భయానికి లోనవ్వొద్దు. భయం వల్లో కరోనా రోగుల్లో ఆక్సిజన్ లెవెల్స్ పడిపోతున్నాయి. భయం, ఒత్తిడి, ఆందోళన వల్ల శరీరంలో అన్ని భాగాలు ఎఫెక్ట్ అయ్యి డ్యామేజ్ కావడానికి అవకాశం ఉంది. బ్లడ్ ప్రెజర్‌లో వేరియేషన్స్ వల్ల ఎక్కువ ఇబ్బందులు వస్తాయి. హార్ట్, కిడ్నీ, కంటి చూపులో ఎక్కువగా సమస్యలు వచ్చే చాన్స్ ఉంది. స్ట్రెస్, భయం, ఆందోళన మంచివి కావు. కరోనా ఎక్కవ వస్తుందో అనే భయంతో సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. కరోనా వచ్చినా భయపడాల్సిన పరిస్థితి లేదు. సాధారణ చికిత్సతోనే నయం చేసుకోవచ్చు' అని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

భద్రాద్రి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షం.. పొంగుతున్న వాగులు

హైదరాబాద్ , జూన్ 3 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాలా మండలాల్లో ఈ ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నది. భారీ వర్షానికి వరద పోటెత్తి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అశ్వాపురం మండలంలో ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి తుమ్మలచెరువు చింతలగుంపు వద్ద వాగు పొంగిపొర్లుతున్నది. దీంతో మొండికుంట నుంచి తుమ్మలచెరువు, వెంకటాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రహదారిపై నుంచి భారీగా వరద ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శంఘాయి కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సభ్యత్వ దేశాలన్నిటి మధ్య "మాస్ మీడియా రంగం లో సహకారం" అంశం పై ఒక ఒప్పందం పైన ధృవపరచటానికిగాను ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 3శంఘాయి కోఆపరేషన్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వం కలిగివున్న దేశాలు అన్నిటి మధ్య "మాస్ మీడియా రంగం లో సహకారం" అంశం పై ఒక ఒప్పందం పైన సంతకాలు చేసి, ఆ ఒప్పందాన్ని ధ్రువపరచటానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదాన్ని తెలిపింది. ఈ ఒప్పందం పై 2019వ సంవత్సరం లో జూన్ నెల లో సంతకాలు అయ్యాయి.

మాస్ మీడియా రంగం లో సంఘాల మధ్య పరస్పరం సమానమైనటువంటి, ప్రయోజనకరమైనటువంటి సహకారాన్ని ఈ ఒప్పందం ప్రోత్సహిస్తుంది. ప్రతి పక్షమూ ఆదాన ప్రదానం ఆధారం గా, కార్యకలాపాల కు వీలు కల్పిస్తూ, సమానత కు పెద్ద పీట వేయాలి. మాస్ మీడియా రంగం లో ఉత్తమ అభ్యాసాల ను పంచుకోవడానికి, ఆ రంగం లో కొత్త కొత్త ఆవిష్కరణల కు ఒక అవకాశాన్ని సభ్యత్వ దేశాల కు ఈ ఒప్పందం అందిస్తుంది.

విశేషాంశాలు:

సహకారాన్ని అందించుకొనే ప్రధాన రంగాలు ఈ కింది విధం గా ఉన్నాయి:

ఆయా దేశాల ప్రజల జీవనం గురించిన జ్ఞ?నాన్ని మరింత ఎక్కువ గా అవగాహన చేసుకోవడం కోసం మాస్ మీడియా ద్వారా సమాచారాన్ని పరస్పరం వ్యాప్తి చేయడానికి- అది కూడా విస్తృత స్థాయి లో- వ్యాప్తి చేయడానికి గాను అనుకూలమైనటువంటి స్థితిగతుల ను నెలకొల్పడం;

ఆయా దేశాల మాస్ మీడియా తాలూకు సంపాదకీయ కార్యాలయాల మధ్య, అలాగే సంబంధిత మంత్రిత్వ శాఖ లు, మాస్ మీడియా రంగం లో పనిచేస్తున్న ఏజెన్సీ స్, సంస్థ ల మధ్య సహకారం. ఈ విధమైన సహకారానికి సంబంధించి ఏవైనా నిర్దిష్టమైన షరతుల ను గాని, నిర్దిష్టమైనటువంటి రూపాల ను గాని భాగస్వామ్య దేశాలు వాటికి అవే ఖరారు చేసుకోవలసి ఉంటుంది, అంతే కాదు, విడి గా ఒప్పందాల ను కుదుర్చుకోవలసి ఉంటుంది కూడా;

అందుబాటు లో ఉన్నటువంటి వృత్తిగత అనుభవాన్ని అధ్యయనం చేయడం కోసం దేశాల పత్రికారచయిత ల తాలూకు వృత్తిపరమైన సంఘాల మధ్య సమానమైనటువంటి, పరస్పర ప్రయోజనకరమైనటువంటి సహకారాన్ని పెంపొందించడం, దానితో పాటు మాస్ మీడియా రంగం లో సమావేశాల ను, చర్చాసభల ను, సభ లను నిర్వహించడం;

టెలివిజన్ కార్యక్రమాల ప్రసారం లో, రేడియో కార్యక్రమాల ప్రసారం లో సహాయపడటం, ఒక దేశం లోపలి ప్రాంతాలలోను, అవతలి పక్షం లోను చట్టబద్ధమైన వ్యాప్తి, సంపాదకీయ కార్యాలయాల తాలూకు సామగ్రి ని, సమాచారాన్ని- వాటి వ్యాప్తి ఒకవేళ అవతలి పక్షం దేశాల చట్ట నిబంధన ల ప్రకారం అనుమతించదగినవే అయిన పక్షం లో- చట్టబద్ధం గా ప్రసారం చేయడం;

మాస్ మీడియా రంగం లో అనుభవాన్ని, నిపుణుల ను ఆదానం- ప్రదానం చేసుకోవడాన్ని ప్రోత్సహించడం, ప్రసార మాధ్యమ రంగ వృత్తినిపుణుల కు శిక్షణ ను ఇవ్వడం లో పరస్పర సహాయాన్ని సమకూర్చడం, ఈ రంగం లో కార్యకలాపాల ను నిర్వహిస్తున్నటువంటి సంస్థల కు, విజ్ఞాన శాస్త్రపరమైన పరిశోధన సంస్థల కు, విద్య సంస్థల కు మధ్య సహకారాన్ని పెంపొందించడం.

30 కోట్ల కోవిడ్-19 వ్యాక్సిన్ డోస్‌ల కోసం బయోలాజికల్-ఇ కంపెనీతో ముందస్తు ఏర్పాటును ఖరారు చేసుకున్న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 3: హైదరాబాద్ కు చెందిన వ్యాక్సిన్ తయారీ సంస్థ బయోలాజికల్-ఇతో 30 కోట్ల కోవిడ్-19 వ్యాక్సిన్ డోస్ ల సరఫరాకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తుది రూపం ఇచ్చింది. 2021 ఆగస్టు-డిసెంబర్ నెలల మధ్య కాలంలో ఈ వ్యాక్సిన్ డోస్ లను బయోలాజికల్-ఇ తయారుచేసి నిల్వ చేస్తుంది. ఇందుకోసం బయోలాజికల్-ఇ సంస్థకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.1500 అడ్వాన్స్ గా చెల్లించింది.

బయోలాజికల్-ఇ తయారుచేయనున్న కోవిడ్-19 వ్యాక్సిన్ తొలి దశ, రెండో దశ క్లినికల్ పరీక్షలు సత్ఫలితాలనివ్వడంతో ఇప్పుడు మూడో దశ క్లినికల్ పరీక్షలు జరుగుతున్నాయి. బయోలాజికల్-ఇకి చెందిన ఆర్ బిడి ప్రోటీన్ సబ్ యూనిట్ ఈ వ్యాక్సిన్ ను అభివృద్ధి చేసింది. రాబోయే కొద్ది నెలల కాలంలో ఇది అందుబాటులోకి రానుంది. బయోలాజికల్-ఇ కోవిడ్-19 వ్యాక్సిన్ (నెగ్ వాక్) ప్రతిపాదనను జాతీయ స్థాయి వ్యాక్సిన్ పర్యవేక్షణ నిపుణుల బృందం పరిశీలించి దానికి సంబంధించిన అంశాలన్నింటినీ పూర్తి స్థాయిలో పరీక్షించి సంతృప్తి చెందిన తర్వాతనే వినియోగ అనుమతి మంజూరు చేసింది.

దేశీయ వ్యాక్సిన్ తయారీ కంపెనీలకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) మద్దతు, ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగానే బయోలాజికల్-ఇతో ఈ ఏర్పాటు చేసుకుంది.

బయోలాజికల్-ఇ కోవిడ్ వ్యాక్సిన్ కు ప్రీ క్లినికల్ దశ నుంచి మూడో దశ (ట్రయల్స్ వరకు భారత ప్రభుత్వం పూర్తి స్థాయి మద్దతు అందిస్తోంది. ఇందుకోసం బయోటెక్నాలజీ శాఖ రూ.100 కోట్లు ఆర్థిక సహాయం చేయడంతో పాటు జంతువులపై వ్యాక్సిన్ ప్రభావాన్ని పరీక్షించేందుకు పరిశోధనా కార్యకలాపాలు నిర్వహించే ఫరీదాబాద్ లోని ట్రాన్స్ లేషనల్ హెల్త్ సైన్స్ టెక్నాలజీ ఇన్ స్టిట్యూట్ (టిహెచ్ఎస్టిఐ) ద్వారా భాగస్వామ్యం కూడా కుదుర్చుకుంది. భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ ప్యాకేజి 3.0లో కింద దేశీయంగా కోవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ప్రకటించిన మిషన్ కోవిడ్ సురక్ష - భారత కోవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా ఈ చర్యలు చేపట్టింది.

పౌరులందరికీ సురక్షితం, సమర్థవంతం, భరించగల ధరల్లో కోవిడ్-19 వ్యాక్సిన్ ను అందుబాటులోకి తేవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమం ఇప్పటివరకు ఐదారు కోవిడ్-19 వ్యాక్సిన్లకు మద్దతు అందిస్తోంది. వాటిలో కొన్ని లైసెన్సులు మంజూరు చేసి ప్రజారోగ్య వ్యవస్థలో ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇది కోవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి ప్రయత్నాలను వేగవంతం చేయడంతో పాటు దేశంలో వ్యాక్సిన్ల పూర్తి స్థాయి నిరంతర అభివృద్ధికి, భవిష్యత్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు అనుకూల వాతావరణం కల్పించింది.

ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో 500 పడకల కోవిడ్ కేర్ ఆస్పత్రిని ఏర్పాటు చేసిన డిఆర్డిఓ

న్యూఢిల్లీ, జూన్ 3హల్ద్వానీలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) ఏర్పాటు చేసిన 500 పడకల కోవిడ్ కేర్ ఆస్పత్రిని 2021 జూన్ 02 న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ తీరత్ సింగ్ రావత్ ప్రారంభించారు. ఈ సదుపాయంలో 375 ఆక్సిజన్ పడకలు, వెంటిలేటర్లతో 125 ఐసియు పడకలు ఉన్నాయి. 100 శాతం పవర్ బ్యాకప్‌తో, ఇది అన్ని వాతావరణ పరిస్థితులకు కేంద్రంగా ఎయిర్ కండిషన్ ఏర్పాటు చేసారు. పాథాలజీ ప్రయోగశాల, ఫార్మసీ, ఎక్స్-రే, ఇసిజి మొదలైనవి ఈ సదుపాయంలో అంతర్లీనంగా ఉన్నాయి. ఈ కేంద్రం 2021 జూన్ 03 నుండి పూర్తిగా పనిచేయనుంది. ఆధునిక సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ద్వారా సరైన పర్యవేక్షణ మరియు ఆసుపత్రి నిర్వహణ కోసం వై-ఫై, సిసిటివిలు మరియు హెల్ప్‌లైన్ నంబర్‌తో కూడిన నియంత్రణ కేంద్రం కూడా దీనిలో ఏర్పాటు చేశారు.

ఈ సదుపాయాన్ని నడపడానికి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది హల్ద్వానీలోని ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఇక్కడ నియమించారు.

21 రోజుల్లో నిర్మించిన ఈ ఆసుపత్రి, ప్రతికూల వాతావరణ పరిస్థితులలో నిర్విరామంగా పనిచేసిన 350 మంది ఉద్యోగుల కృషి ఉంది. దేశవ్యాప్తంగా లాక్డౌన్ ఉన్నప్పటికీ నిర్దిష్ట కాలంలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ఒక సవాలుగా తీసుకుని ఈ ఆస్పత్రిని సిద్ధం చేశారు. ఫైర్ డిటెక్షన్ అలారం సిస్టమ్, ఫైర్ హైడ్రాంట్లు మరియు అగ్నిమాపక పరికరాల ఏర్పాటు వంటి తప్పనిసరి అగ్ని భద్రతా నిబంధనలు పాటించారు.

ప్రస్తుత కోవిడ్ పరిస్థితిలో, ఈ కోవిడ్ కేర్ సెంటర్ ఉత్తరాఖండ్ ప్రజలకు చాల అమూల్యమైనది. ఇది మహమ్మారి సమయంలో సకాలంలో అవసరమైన వైద్య సంరక్షణను అందిస్తుంది. ఉత్తరాఖండ్‌కు చెందిన, భారత సైన్యం 17 వ చీఫ్ అయిన దివంగత జనరల్ బిపిన్ చంద్ర జోషి పేరు మీద ఇది అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు డాక్టర్ అజయ్ భట్, ఉత్తరాఖండ్ ప్రభుత్వ మంత్రి శ్రీ బన్సిధర్ భగత్, ప్రతిపక్ష నేత డాక్టర్ ఇందిరా హృదయేష్, డిఆర్డిఓ ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ మహమ్మారి సమయంలో నిరంతర సహాయం చేస్తున్న డిఆర్‌డిఓని రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ప్రశంసించారు. రక్షణ శాఖ ఆర్ అండ్ డి కార్యదర్శి, డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి ఈ పనిలో పాల్గొన్న బృందం చేసిన కృషిని ప్రశంసించారు. ఇందుకు సహకరించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కొత్త ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ తో- నడిచే ఎక్స్రే సేతు ప్లాట్‌ఫాం ముందస్తు కొవిడ్ నిర్ధారణ వివరాలను వాట్సప్ ద్వారా తెలియజేస్తుంది.

న్యూఢిల్లీ, జూన్ 3కొత్త ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్- టెక్నాలజీతో నడిచే ఎక్స్రేసేతు ప్లాట్‌ఫాం ముందస్తు కొవిడ్ పరీక్షల సమాచారాన్ని అందజేస్తుంది. ఈ విధానంలో వాట్సప్ ద్వారా ఛాతీ ఎక్స్-రేలను పరిశీలించడం ద్వారా డాక్టర్లు కొవిడ్?19 ను వేగంగా అంచనా వేయగలుగుతారు. ఎక్స్రేసేతు అని పిలిచే ఈ సొల్యూషన్ ద్వారా తక్కువ- రిజల్యూషన్ చిత్రాలను మొబైల్స్ ద్వారా పంపినా స్పష్టంగా చూడటం వీలవుతుంది. ఇది ఉపయోగించడానికి సులభమైనది. వేగవంతమైనది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధిలను త్వరగా గుర్తించడానికి వీలు కల్పిస్తుంది. కొవిడ్ 19 భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో వినాశనాన్ని కొనసాగిస్తున్నందున, వేగంగా పరీక్షల నిర్వహణ, కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రత్యేకమైన కంటైన్మెంట్ జోన్‌లను సృష్టించడం చాలా క్లిష్టమైనది. కొన్ని నగరాల్లో ఇటువంటి పరీక్షలు వారానికి పైగా తీసుకుంటున్న సమయంలో, గ్రామీణ ప్రాంతాల్లో పరీక్షలు చేయడం మరింత కష్టం. ఆర్టీపీసీఆర్పరీక్షలు కొన్ని వేరియంట్‌లకు 'ఫాల్స్ నెగటివ్' రిపోర్టులను ఇస్తున్నందున సులభమైన ప్రత్యామ్నాయ పరీక్షలు అవసరం.

ఆర్ట్పార్క్ (ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ ఉ రోబోటిక్స్ టెక్నాలజీ పార్క్) అనే లాభాపేక్ష లేని ఫౌండేషన్ ను బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) సహకారంతో స్థాపించారు. బెంగళూరుకు చెందిన హెల్త్టెక్ స్టార్టప్ నిరామై, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సి) లతో కలిసి ఎక్స్రే సేతును డెలప్చేసింది. వాట్సాప్ ద్వారా పంపిన తక్కువ- రిజల్యూషన్ ఉన్న చెస్ట్ ఎక్స్-రే చిత్రాల నుండి కూడా కొవిడ్ పాజిటివ్ రోగులను గుర్తించడానికి ఈ ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసింది. సమీక్షల కోసం డాక్టర్లు తయారు చేసిన ప్రభావిత ప్రాంతాల సెమాంటిక్ అనోటేషన్స్ కూడా ఇందులో ఉంటాయి. ఫలితంగా ఇతర పద్ధతుల్లోనూ సులభంగా ధృవీకరించడంలో సహాయపడుతుంది. ఇప్పటికే భారతదేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన 1200లకుపైగా రిపోర్టులను పరిశీలించారు.

ఆరోగ్య పరీక్ష నిర్వహించడానికి, ఏ వైద్యుడైనా లిలిలి.లీతీజీఎ.ఇ.నీఎ ని సందర్శించి, 'ఉచిత ఎక్స్‌రేసెట్ బీటాను ప్రయత్నించండి' అనే బటన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే ఆ వెబ్సైట్ మనల్ని మరో పేజీకి మళ్ళిస్తుంది. దీనిలో అతను లేదా ఆమె వెబ్ లేదా స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ ద్వారా వాట్సాప్ ఆధారిత చాట్‌బాట్‌తో సంభాషించవచ్చు. లేదా ఎక్స్‌రేసెతు సేవను ప్రారంభించడానికి డాక్టర్ +91 80461 63838 అనే ఫోన్ నంబర్‌కు వాట్సాప్ సందేశాన్ని పంపవచ్చు. అప్పుడు వారు రోగి ఎక్స్-రే చిత్రాన్ని క్లిక్ చేసి, కొన్ని నిమిషాల్లో ఉల్లేఖన చిత్రాలతో 2 పేజీల ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్‌లను తీసుకోవాలి. వెంటనే కొవిడ్-19 సంక్రమణ సంభావ్యత తెలుస్తుంది. వైద్యుడు త్వరగా బాధితుడిని పరిశీలించడానికి స్థానికీకరించిన హీట్‌మ్యాప్‌ను కూడా ఈ నివేదిక చూపిస్తుంది. బ్రిటన్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నుండి తీసుకున్న 1,25 000 కి పైగా ఎక్స్-రే చిత్రాలను ఈ విధానంలో పరీక్షించి ధృవీకరించారు. అలాగే 1000+ పైగా భారతీయ కొవిడ్ రోగుల వివరాలను నిర్ధారించడంలోనూ అద్భుతమైన పనితీరును చూపించింది: 98.86 శాతం సెన్సివిటీ, 74.74శాతం స్పెసిఫిసిటీ కనిపించింది.

ఆర్ట్పార్క్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఉమాకాంత్ సోని మాట్లాడుతూ, ''మనదేశంలో 136 కోట్ల మంది అవసరాలను తీర్చడానికి మేము సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచాలి. ప్రత్యేకించి మనకు పది లక్షల మందికి కేవలం ఒకే రేడియాలజిస్ట్ ఉన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థల సహకారంతో నిర్మించిన ఎక్స్‌రేసేతు ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ వంటి టెక్నాలజీలు గ్రామీణ భారతదేశానికి అత్యాధునిక ఆరోగ్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యంత తక్కువ ఖర్చుతో అందించడానికి మార్గం సుగమం చేస్తాయి"అని అన్నారు. "ఎక్స్-రే యంత్రాలకు ప్రాప్యత ఉన్న గ్రామీణ వైద్యుల కోసం వేగవంతమైన కొవిడ్ స్క్రీనింగ్ పద్ధతిని అందించడానికి నీరమ్ ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ ఆర్ట్పార్క్ ఐఐఎస్సీ లతో భాగస్వామ్యం చేసుకుంది. కొవిడ్-19 సంక్రమణను సూచించే రోగికి ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నదీ లేనిదీ తెలుసుకోవడానికి ఛాతీ ఎక్స్రే స్వయంచాలక వివరణను ఎక్స్రే సేతు అందిస్తుంది "అని నిరామై వ్యవస్థాపకురాలు, సీఈఓ డాక్టర్ గీతా మంజునాథ్ అన్నారు. "కొవిడ్ పాజిటివ్ ఎక్స్-రే చిత్రాలు లేనప్పుడు వాడేందుకు, మేము ఒక ప్రత్యేకమైన ట్రాన్స్ఫర్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేశాం. అందుబాటులో ఉన్న ఎక్స్-రే చిత్రాల ద్వారా ఊపిరితిత్తులను పరిశీలిస్తుంది. దీనికి అంచనా శక్తి చాలా ఎక్కువ. ఇన్ఫెక్షన్ ఉన్న ఊపిరితిత్తుల్లో పరిస్థితుల ఆధారంగా కాన్ఫిడెన్స్ స్కోరు విధానాన్ని కూడా డెవెలప్ చేశాం. సిస్టమ్ పరీక్ష ఒక అంచనాకు వచ్చి ఇన్ఫెక్షన్ సోకిన భాగాలను స్థానికీకరిస్తుంది. కొన్ని నిమిషాల్లోనే కాన్ఫిడెన్స్ స్కోరు ఇచ్చే నివేదికను రూపొందిస్తుంది "అని ఐఐఎస్సీ ప్రొఫెసర్ చిరంజీవి భట్టాచార్య అన్నారు.

ఈ ప్లాట్ఫామ్ కొవిడ్-19 తో పాటు న్యూమోనియాతో సహా 14 అదనపు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులను కూడా గుర్తించగలదు. ఎక్స్రే సేతును అనలాగ్ తోపాటు డిజిటల్ ఎక్స్‌రే రెండింటికీ ఉపయోగించవచ్చు గత 10 నెలల్లో గ్రామీణ ప్రాంతాల్లో 300 మందికి పైగా వైద్యులు విజయవంతంగా ఈ విధానాన్ని ఉపయోగించారు. ఎక్స్రేసేతు వంటి సాంకేతికతలు సంచార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలక

ఒడిశా రూర్కెలా స్టీల్ ప్లాంట్ లో 100 పడకల కోవిడ్ కేర్ కేంద్రాన్ని జాతికి అంకితం చేసిన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, జూన్ 3ఒడిశాలోని సెయిల్ రూర్కెలా స్టీల్ ప్లాంట్లో 100 పడకల కోవిడ్ సంరక్షణ సౌకర్యం ఇస్పాట్ నిదాన్ కేంద్రాను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, ఉక్కు మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈ రోజు దేశానికి అంకితం చేశారు, ఈ కేంద్రాన్ని తరువాత 500 పడకల వరకు పెంచుతారు. ఈ జంబో కోవిడ్-సంరక్షణ సదుపాయంలోని అన్ని పడకలు ఉక్కు కర్మాగారం ఆక్సిజన్ యూనిట్ నుండి నేరుగా ఉన్న లైన్ ద్వారా ఆక్సిజన్ అనుసంధానం అయి ఉంటుంది. సిలిండర్లను తిరిగి నింపాల్సిన అవసరాన్ని, లాజిస్టిక్ సమస్యలకు ఇక్కడ ఆస్కారం ఉండదు. అంతేకాకుండా ప్రాణాలను రక్షించే వాయువు నిరంతర లభ్యత ఉంటుంది. రికార్డు సమయంలో ఈ జంబో సౌకర్యం సిద్ధం అయింది.

వర్చువల్ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, ఒడిశా ఆరోగ్య మంత్రి శ్రీ నాబా కిసోర్ దాస్, సుందర్‌గఢ్ ఎంపి శ్రీ జువల్ ఓరం, ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రతినిధులు, సెయిల్ చైర్‌పర్సన్ మరియు సిఇఒ శ్రీమతి సోమ మొండల్, సీనియర్ ఉక్కు శాఖ, సెయిల్ మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, ఈ భారీ కేంద్రం దక్షిణ రూర్కెలా ప్రాంతంలో కోవిడ్ మహమ్మారి రెండవ వేవ్ ని నిలువరించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మూడవ వేవ్ నేపథ్యంలో ఆరోగ్య సంరక్షణ ప్రతిస్పందనను బలోపేతం చేస్తుంది.

సెయిల్ కి చెందిన ఐపిజిఐ-ఎస్ఎస్టెచ్ ఇప్పటికే ఈ ప్రాంతంలోని కోవిడ్ రోగుల సేవలో ఉందని మంత్రి చెప్పారు. ఇటీవల, ఆసుపత్రిలో 100 పడకల ఐసియు- ప్రాణాలను కాపాడటానికి సిద్ధం అయింది. ఆర్టీ-పిసిఆర్ పరీక్షను సులభతరం చేయడానికి ఆసుపత్రిలో వైరాలజీ ప్రయోగశాల కూడా ఏర్పాటు చేశారు, దీని సామర్థ్యం రోజుకు 60 నుండి 550 వరకు పెంచారు. తక్కువ సమయంలో 1000 కి పెంచడం జరిగింది. ద్రవ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడంలో, సరఫరా చేయడంలో, అలాగే దాని ప్లాంట్లలో, చుట్టుపక్కల ఆరోగ్య, వైద్య సదుపాయాలను పెంచడంలో సెయిల్ ముందుంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడంలో ప్రభుత్వ ప్రయత్నాలను భర్తీ చేయడంలో సెయిల్ చేసిన కృషిని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

సమాజంలోని అన్ని వర్గాల అవసరాలకు మోడీ ప్రభుత్వం బాసటగా ఉందని, కోవిడ్ మహమ్మారి ప్రభావాన్ని తగ్గించడానికి, సహకార సమాఖ్యవాదం స్ఫూర్తితో కృషి చేస్తున్నారని శ్రీ ప్రధాన్ అన్నారు. రూర్కెలా వంటి కోవిడ్- సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం నుండి, రాష్ట్రాలకు ఉచిత టీకాలు ఇవ్వడం వరకు, ద్రవ వైద్య ఆక్సిజన్ సరఫరాను అందించడం, ఇతర క్లిష్టమైన వనరులతో రాష్ట్రాలను సన్నద్ధం చేయడం వరకు, కేంద్రం రాష్ట్రాల పక్షాన చేదోడు వాదోడు గా నిలబడుతుంది.

మహమ్మారి నేపథ్యంలో పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకుని నిన్న 12 వ బోర్డు పరీక్షలు రద్దు చేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు.

దావాలు తర్వాత.. ముందు కరోనాకు మందు కనిపెట్టండి: డాక్టర్లతో ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, జూన్ 3 యోగా గురు రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలపై కోర్టుకెక్కిన డాక్టర్ల అసోసియేషన్‌పై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ దావాలు వేసే బదులు మీ విలువైన సమయాన్ని కరోనాకు మందు కనిపెట్టడానికి కేటాయించండి అని సూచించింది. మరోవైపు అలోపతిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రామ్‌దేవ్ బాబాకు నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ మెడికల్ అసోసియేషన్ (డీఎంఏ) దాఖలు చేసిన దావాపై విచారణ సందర్భంగా జస్టిస్ హరి శంకర్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

అలోపతిపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా, తన కరోనిల్ మందు గురించి తప్పుడు ప్రచారం చేయకుండా రామ్‌దేవ్ బాబాను నియంత్రించాలని కోరుతూ డీఎంఏ దావా వేసింది. దీనిపై విచారణ జరిగిన ఢిల్లీ హైకోర్టు.. ఇలాంటి విషయాల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేయాలి తప్ప.. ఇలా దావాలు వేయడం ఏంటని ప్రశ్నించింది. రేపొద్దున నేను హోమియోపతి నకిలీదని నేను అంటాను. అది నా అభిప్రాయం. దీనిపై దావా ఎలా వేస్తారు? ఆయన అనేది తప్పని మీరు భావించినా, తప్పుదారి పట్టిస్తుందని అనుకున్నా.. ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా దీనిని వేయాలి అని జస్టిస్ హరిశంకర్ అన్నారు.

రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలు వాక్‌స్వాతంత్రం కిందికి వస్తాయి. ప్రజలకు తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పే హక్కు లేదా? నేను హోమియోపతి ఫేక్ అని అంటే వాళ్లంతా నాపై దావా వేస్తారా అని జస్టిస్ హరిశంకర్ ప్రశ్నించారు. మరోవైపు జులై 13న దీనిపై మరోసారి విచారణ జరుపుతామని, అప్పటి వరకూ రామ్‌దేవ్ బాబా ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకూడదని ఆయన తరపున లాయర్‌కు కోర్టు స్పష్టం చేసింది.

కరోనిల్‌పై తప్పుడు ప్రచారం గురించి స్పందిస్తూ.. ఒకవేళ పతంజలి నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం చూసుకుంటుంది? మీరెందుకు స్పందిస్తున్నారు? ఇది ప్రజా ప్రయోజన వ్యాజ్యం. దీనిని దావాగా ఎందుకు వేశారు. కరోనిల్ కరోనాను నయం చేస్తుందని ముందు చెప్పి తర్వాత ఇమ్యూనిటీ బూస్టర్‌గా మాట మార్చరని, ఆలోపే లక్షల మంది ఈ మందు కొన్నారని ఓ పిల్ దాఖలు చేయండి అని జస్టిస్ హరిశంకర్ డాక్టర్ల అసోసియేషన్‌కు సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రాజన్న సిరిసిల్ల, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్ఫోర్స్ డీఎస్పీ రవికుమార్ అన్నారుసిరిసిల్ల , వేములవాడ పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన వ్యాపారులకు సిరిసిల్ల , వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు గురువారం రోజు టాస్క్ఫోర్స్ డిఎస్పీ రవికుమార్ సిరిసిల్ల,వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న విత్తన వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగాడిఎస్పీమాట్లాడుతూ

ప్రభుత్వం నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారి పై, మాయమాటలు చెప్పి రైతులను మోసాగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని జారీ చేసిన ఉత్తర్వులలో భాగంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన అన్నారు.

గ్రామ స్థాయిలో పూర్తి నిఘా ఉంచడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు స్టాకు లైసెన్సు బిల్ బుక్కులు తదితర వివరాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాపారులు రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో అన్ని వివరాలతో కూడిన రసీదులు తప్పకుండా ఇవ్వాలని అత్యాశకు పోయి నకిలీ విత్తనాలు విక్రయించి జైలుపాలు కాకూడదని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో నిరంతరంగా ఆకస్మిక తనిఖీలు చేపడతామని నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు

నకిలీ విత్తనాలు, పురుగు మందులు,ఎరువులు నిషేధిత గడ్డి మందులు (గ్లైపోటోసిన్)× రైతులకు విక్రయిస్తే వారిపై చీటింగ్ కేసులతో పాటు,సీడ్స్ చట్టం ప్రకారం కూడా కేసులు నమోదు చేస్తామని, అవసరం అయితే పీడీ చట్టం కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు

ఈ సమావేశాలలో సిరిసిల్ల వేములవాడ డిఎస్పీ లు చంద్రశేఖర్ ,చంద్రకాంత్ ,సి.ఐ లు అనిల్ కుమార్, వెంకటేష్ గారు సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు...

మత్తడి దుంకుతున్న ప్రకాష్ నగర్ చెక్ డ్యాం

ఖమ్మం, జూన్ 3: ఖమ్మం నగరం ప్రకాష్ నగర్‌లో రూ.7.45 కోట్లతో మున్నేరుపై నిర్మిస్తున్న చెక్ డ్యాం మత్తడి దుంకుతున్నది. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి చెక్ డ్యాంను పరిశీలించారు. వృథాగా నీరు దిగువకు పోకుండా మంత్రి పువ్వాడ ముందు చూపుతో ప్రకాష్ నగర్ వద్ద నీటిని నిల్వ చేయడం ద్వారా మండు వేసవిలో కూడా తాగునీటి కొరత లేకుండా చెక్ పెట్టారు. నిండు కుండలా కళకళలాడుతూ మత్తడి దుకుతున్న దృశ్యాన్ని చూసి నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచమంతా ఒకే కుటుంబం

-అధ్యక్ష హోదాలో హర్షవర్ధన్ వర్చువల్ ప్రసంగం
అధ్యక్షుడుగా పదవీకాలం ముగించుకున్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 3 ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ.) కార్యవర్గ మండలి 149వ సమావేశం ఈ రోజు జరిగింది. డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి అధ్యక్ష హోదాలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ఈ సమావేశంలో వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. నిర్మాణ్ భవన్ నుంచి వీడియోకాన్ఫరెన్సింగ్ ద్వారా ఆయన ప్రసంగించారు. డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా తన పదవీకాలాన్ని డాక్టర్ హర్షవర్ధన్ ఈ రోజుతో విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ కట్టడికోసం సాగే యుద్ధంలో సాహసోపేతంగా పాల్గొంటూ తమ ప్రాణాలొడ్డిన పురుషులు, మహిళల సేవలను గుర్తు చేసుకున్నారు. వారి సేవలవల్లనే మానవాళి నిలదొక్కుకోగలిగిందని ఆయన అన్నారు.

ఇది నాకు మిశ్రమ భావోద్వేగాల సమయం. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ సంస్థకు సేవలందించే గౌరవం దక్కినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మరోవైపు ఈ భూగోళం యావత్తూ వైరస్ మహమ్మారి కోరల్లో, ఆర్థిక సంక్షోభంలో విలవిలలాడుతున్న వేళ,.. ఎన్నో విధులు నిర్వర్తించాల్సిన కాలంలో బాధ్యతలనుంచి వైదొలుగుతున్నందుకు హృదయం ఆవేదనతో బరువెక్కుతోంది.

గత ఏడాది మే నెలలో నాకు కార్యవర్గ మండలి అధ్యక్ష బాధ్యతలు లభించాయి. డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి 147వ, 148వ సమావేశాల కాలంలో మండలికి సారథ్య బాధ్యతలు లభించడం నాకు దక్కిన గౌరవమే. అంతేకాక, కోవిడ్-19కు ప్రతిస్పందనగా మండలి ప్రత్యేక సమావేశం నిర్వహించడం కూడా నాకు అందిన సత్కారంగా భావిస్తున్నాను.

ఈ ఏడాది మే నెల 31వ తేదీన జరిగిన 74వ వరల్డ్ హెల్త్ అసెంబ్లీ సమావేశం సందర్భంగా డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలికి నేను ప్రాతినిధ్యం వహించడం కూడా నాకు అపురూప గౌరవమే. ఈ నేపథ్యంలో కోవిడ్-19పై పోరాటాన్ని పటిష్టం చేయగలమని, సుస్థిర అభివృద్ధికి సంబంధించిన వందలాది లక్ష్యాలను చేరుకోగలమని నేను కచ్చితంగా విశ్వసిస్తున్నాను.

మహమ్మారి వైరస్ వ్యాప్తి సంక్షోభం నేపథ్యంలో తన సభ్యదేశాలన్నింటికీ అచంచలమైన మద్దతు అందిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థను నేను అభినందిస్తున్నాను. సమానత్వ విలువలకు, అందరూ సురక్షితమయ్యేంతవరకూ ప్రపంచంలో ఎవరికీ రక్షణ ఉండబోదన్న సత్యానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ సంపూర్ణంగా కట్టుబడి ఉంది.

కోవిడ్ వైరస్ పై పోరాటం సాగిస్తున్న ఎ.సి.టి. యాక్సిలేటర్ అన్న ప్రపంచ స్థాయి సహకార సంస్థతో వివిధ భాగస్వామ్య వర్గాలకు అనుసంధానం బాగుంది. దీనితో వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కూడా అభివృద్ధి, వస్తూత్పాదనన, కోవిడ్ పరీక్షల లభ్యత, చికిత్సా సదుపాయాలు, వ్యాక్సీన్ల పంపిణీ వంటి కార్యక్రమాలను విజయవంతంగా సాగుతున్నాయి. కోవిడ్ వ్యాక్సీన్లతో అందరికీ సమ స్థాయిలో అనుసంధానం ఏర్పడేలా కోవాక్స్ అనే ప్రపంచ స్థాయి సంస్థ కృషి చేస్తోంది. వ్యాక్సీన్ల విషయంలో ప్రపంచంలో ఎవరూ వెనుకబడరాదన్న సూత్రంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారు.

కోవిడ్-19 మందులు, వ్యాక్సీన్లు ప్రపంచ స్థాయిలో సమంగా అందుబాటులో ఉండేలా వరల్డ్ హెల్త్ అసెంబ్లీ చేసిన కృషి నాకు ఎంతో స్ఫూర్తిని కలిగించింది. వైరస్ మహమ్మారి వ్యాపించిన అన్ని ప్రాంతాలకు ప్రపంచ స్థాయి సంఘీభావం, సహకారం చాలా ప్రధానం. వీటిని ఎప్పటికప్పుడు బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

ఇది మనమంతా క్రియాశీలం కావలసిన సమయం. రానున్న రెండు దశాబ్దాల్లో ఆరోగ్యపరంగా మనకు అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నాయన్నది మనమంతా గుర్తెరగాలి. ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే అందరూ కలసికట్టుగా ప్రతిస్పందించడం అవసరం. డబ్ల్యు.హెచ్.ఒ. కీలక తత్వం, మూల సిద్ధాంతం కూడా ఇదే. దేశాలన్నీ ఈ విషయంలో భాగస్వామ్య వైఖరితో వ్యవహరించడం చాలా అవసరమని నేను పదేపదే చెబుతూ వస్తున్నాను.

ఇలాంటి తీవ్రమైన ప్రపంచ సంక్షోభ సమయంలో ప్రమాదాన్ని ఎదుర్కోవాలన్నా, పరిస్థితిని ఉపశమింప జేయాలన్నా ప్రపంచ స్థాయిలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సి ఉంటుంది. ప్రపంచ స్థాయి ప్రజారోగ్య రంగంలో ఆసక్తిని, పెట్టుబడులను తిరిగి పునరుద్ధరించాల్సి ఉంటుంది.

మానవాళిని శతాబ్దాల తరబడి వేధించిన వ్యాధులపై పోరాటం విషయంలో మరింత చిత్తశుద్ధితో పనిచేయడం చాలా ముఖ్యం. ప్రతికూల పరిస్థితులన్నింటినీ సహకార భావనతో అధిగమించాల్సి ఉంటుంది. వనరులను సమీకరించుకోవడం ద్వారా పరస్పరం సహాయం, సహకారం అందించుకోవాలి.

ప్రజారోగ్యం విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ప్రపంచ దేశాలన్నింటికీ భావస్ఫోరక నాయకత్వాన్ని అందిస్తున్నప్పటికీ, దీన్ని మరింత ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. అందుకు తగిన అవకాశం కూడా ఉంది. ఉమ్మడి చర్యలు అవసరమైన ప్రతి చోటా, భాగస్వామ్యాన్ని ప్రవేశపెట్టడంలో మనం మరింత క్రియాశీలకంగా ఉండాల్సిన అవసరం ఉంది. పరిశోధనా కార్యకలాపాలకు అవసరమైన కార్యక్రమాన్ని తీర్చిదిద్దడం, విలువైన సమాచారాన్ని ప్రపంచ సమాజం పరస్పరం పంచుకోవడం చాలా అవసరం. ప్రస్తుతం మహమ్మారి వైరస్ వ్యాప్తి నేపథ్యంలో పారిశ్రామిక రంగం మేధో సంపత్తి హక్కులంటూ మొండిగా మడిగట్టుకుని కూర్చోరాదు. పైగా, సహకార ప్రాతిపదిన పరిశోధనకు కొన్ని సార్లు సమ్మతి ఉండకపోవచ్చు. ఈ పరిస్థితుల్లో అందరికీ ఆరోగ్యం అన్న మన లక్ష్యం ఎంతమేరకు అందుబాటులోకి వస్తుందన్నది కూడా కీలకమే. ఇలాంటి సంక్షోభ సమయంలోనే కీలకమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా తగిన మార్గాలను వెదికేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేయాలి. ఇందుకోసం ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి వాటితో ప్రపంచ ఆరోగ్య సంస్థ కలసికట్టుగా పనిచేయాలి.

అత్యున్నత స్థాయి ప్రమాణాలతో కూడిన ఆరోగ్యం అనేది ప్రతి మనిషికీ అందవలసిన ప్రాథమిక హక్కు. ఈ విషయంలో జాతి, మతం, రాజకీయ సిద్ధాంతం, ఆర్థిక, సామాజిక స్థితిగతులతో సంబంధమే లేదు. ప్రస్తుత మహమ్మారి సంక్షోభ సమయంలో అందరికీ సమాన స్థాయిలో వ్యాక్సీన్లను పంపిణీ చేయడమే మన ముందున్న అతిపెద్ద సవాలు.

ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిధిలో ఉన్న మనమంతా పరిస్థితులకు అనుగుణంగా స్పందించాల్సి ఉందని భావిస్తున్నాను. అధికారంలేని వారికి, మాట్లాడలేని వారికి, అంధకార సమయంలో ఆశలను నింపేందుకు మన సంసిద్ధంగా ఉండాలి. స్థూల దృక్పథంతో సహకార బంధాలను ఏర్పరుచుకుని, ప్రపంచమంతా ఒక్కటే అన్న ప్రాథమిక సత్యాన్ని పునరుద్ఘాటించవలసిన అవసరం ఉంది.

వసుధైవ కుటుంబకం, అంటే ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే భారతీయ తత్వాన్ని నేను ఇక్కడ సూచిస్తున్నాను. అందువల్ల మనమంతా సభ్యదేశాలకోసం కలసి పనిచేసేందుకు కట్టుబడి ఉండాలి. ప్రజారోగ్య సంబంధమైన బాధ్యతలను నిర్వర్తించేందుకు సంస్థతో పాటుగా, ప్రపంచ దేశాల భాగస్వామ్య సమాజం పటిష్టంగా, మరింత ప్రతిస్పందనతో పనిచేయాల్సి ఉంది. అదే ప్రాథమిక సూత్రం, విశ్వాసం మనకు మార్గదర్శకం కావాలి. ఆరోగ్యంకోసం వ్యాక్సీన్లు,..సంపన్నులకే కాక, పేదలకు కూడా చేరాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా నా పదవీకాలం చాలా వేగంగా ముగిసినట్టు మీలో చాలామందికి అనిపిస్తూ ఉండవచ్చు. అయినప్పటికీ, ఇది నాకు చాలా ప్రయోజనకరమైన అనుభవం. నన్ను నేను మరింత దృఢపరుచుకునేందుకు దోహదపడిన అనుభవం కూడా ఇదే., ఇపుడు నా బాధ్యతలను నా వారసుడికి అప్పగించేందుకు ఎదురు చూస్తున్నాను.

మీరు నాపై ఉంచిన విశ్వాసం నాకు ఎంతో గౌరవప్రదమని భావిస్తున్నాను. అందుకే, మానవాళికే ఎంతో సంక్షుభితమైన కాలంలో నేను కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా పనిచేయగలిగాను. పైగా ఈ సంవత్సరం మన శాస్త్రవేత్తలు అనవరతం ఎంతగానో శ్రమించారు. ప్రాణాధారమైన కోవిడ్-19 వ్యాక్సీన్ అందించేందుకు వారు రికార్డు స్థాయిలో ఎంతో వేగవంతంగా పనిచేశారు.

నా స్నేహితులారా..! ఈ సంవత్సరం విజ్ఞాన శాస్త్ర సంవత్సరం కూడా. విజ్ఞాన శాస్త్ర రంగం, సమాచారం వంటి అంశాల్లో సత్వరం నిర్ణయాలు తీసుకున్న సంవత్సరంగా ఈ ఏడాదికి ఎంతో ప్రాముఖ్యం ఏర్పడింది. నిజానికి ఇది అనుకోని ఉత్పాతం. మనం ఈ పరీక్షను ఎదుర్కొంటామన్న విషయంపై అప్పట్లో ఎవరికీ తెలియదు. అయితే, మనం సమయానికి తగినట్టుగా ప్రతిస్పందించాం.

కోవిడ్.పై పోరాటంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యరక్షణ కార్యకర్తలు నిర్విరామంగా ఆసుపత్రుల్లో పనిచేస్తూ, తమ కుటుంబ సభ్యులకు వైరస్ సోకకూడదన్న ఆలోచనతో ఆసుపత్రుల సెల్లార్లలోనే నిద్రిస్తున్నారు. కొత్త తరహా వ్యాక్సీన్లను, చికిత్సా పద్ధతులను రూపొందించేందుకు శాస్త్రవేత్తలు నిర్ణీత పనిగంటలను మించి విధులను నిర్వర్తిస్తున్నారు.; మీడియా చానెళ్లలో ప్రచారమవుతున్న అసత్య వార్తలను ఖండిస్తూ మీరంతా పనిచేస్తున్నారు. రోగుల సేవకోసం పదవీ విరమణ చేసిన వైద్యులు కూడా తిరిగి వైద్యవృత్తి చేపట్టారు. ఈ మధ్య పోరాటంలో మనం లక్షలాది మంది ఆరోగ్యరక్షణ, కార్యకర్తలను ఫ్రంట్ లైన్ యోధులను శాశ్వతంగా కోల్పోయాం.

అయినా ఇప్పటికీ నేను ఆశాభావంతోనే ఉన్నాను. పరిస్థితి కూడా మనకు ఆశాజనకంగా ఉంది.

ఈ పరిస్థితుల్లో ప్రపంచమంతా ఎంతో గౌరవించే సంస్థ అయిన ప్రపంచ ఆరోగ్య సంస్థ, మరింత అర్థవంతంగా పనిచేసేలా చూడాలి. ఈ పరీక్షా సమయం, కష్టకాలంలో సభ్యదేశాల విశ్వాసం చూరగొనేలా సంస్థ పనిచేసేలా చూడటం మన బాధ్యత.

ఈ నేపథ్యంలో పరీక్షను అధిగమించినందుకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రస్తుత గడ్డు కాలంలో సమాజ సేవలను కొనసాగించేందుకు మీరు చూపిస్తున్న పట్టుదల, దృఢ దీక్ష అభినందనీయం. మేం తీసుకున్న నిర్ణయాన్ని కార్యాచరణలో పెట్టేందుకు మీరు పడిన శ్రమకు, మీ త్యాగాలకు కృతజ్ఞతలు చెప్పదలుచుకున్నాను.

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా నేను పనిచేసినంతకాలం నాపై అంచంచల విశ్వాసాన్ని ఉంచినందుకు మీకు నా కృతజ్ఞతలు. నా పదవీకాలంలో నాకు ఎంతో మద్దతు అందించిన ఉపాధ్యక్షులు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రాస్ అధనామ్ గెబ్రెయేసస్, ప్రాంతీయ డైరెక్టర్లలకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రత్యేకించి ఆగ్నేయాసియా ప్రాంతపు డైరెక్టర్ డాక్టర్ పూనం ఖేత్రపాల్ సింగ్ కృషిని కూడా అభినందిస్తున్నాను. కార్యవర్గ మండలి సమావేశాలను విజయవంతంగా నిర్వహించడంలో వీరంతా ఎంతో మద్దతు ఇచ్చారు. తగిన మద్దతు, మార్గదర్శకత్వం అందించిన కార్యవర్గ మండలి సభ్యులకు, మాజీ సభ్యులకు కూడా ఇవే నా కృతజ్ఞతలు.

డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా పదవీ కాలాన్ని ముగించుకున్న డాక్టర్ హర్షవర్ధన్ కు డబ్ల్యు.హెచ్.ఒ. డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రాస్ అధనామ్ గెబ్రెయేసస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టెడ్రాస్ మాట్లాడుతూ,. ప్రపంచ ఆరోగ్యం కోసం నాయకత్వ బాధ్యతలు నిర్వహించినదుకు డాక్టర్ హర్షవర్ధన్ ను ఎంతగానో ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఒక బహుమతిని ప్రదానం చేశారు. కార్యవర్గ మండలి అధ్యక్షుడుగా హర్షవర్ధన్ అందించిన సేవలతోపాటుగా, ఆయన వ్యక్తిగతంగా అందించిన భాగస్వామ్యం కూడా అభినందనీయమని టెడ్రాస్ అన్నారు. డబ్ల్యు.హెచ్.ఒ. ప్రత్యేక డైరెక్టర్ జనరల్ నుంచి పురస్కారం అందుకున్నందుకు కూడా కేంద్రమంత్రికి ఆయన అభినందనలు తెలిపారు. పొగాకు నియంత్రణలో డాక్టర్ హర్షవర్ధన్ అందించిన సేవలను కూడా డైరెక్టర్ జనరల్ కొనియాడారు. నేషనల్ టొబ్యాకో క్విట్ లైన్, ఇ-సిగరెట్లపై నిషేధం అమలు, ప్రపంచవ్యాప్తంగా పొగాకు నియంత్రణలో హర్షవర్ధన్ నిర్వహించిన పాత్రను డబ్ల్యు.హెచ్.ఒ డైరెక్టర్ జనరల్ ప్రశంసించారు.

డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి తదుపరి చైర్ పర్సన్.గా కెన్యాకు చెందిన డాక్టర్ పాట్రిక్ అమోత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు.హెచ్.ఒ. కార్యవర్గ మండలి సభ్యులతోపాటుగా, డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రాస్ అధనామ్ గెబ్రెయేసస్, సభ్యదేశాల ప్రతినిధులు, డబ్ల్యు.హెచ్.ఒ. ప్రాంతీయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

హరిత హోటల్ నిర్మాణానికి మంత్రి కొప్పుల భూమి పూజ

జగిత్యాల, జూన్ 3: జిల్లాలోని వెల్గటూర్ మండలం స్తంబంపల్లి గ్రామం పరిధిలో రూ.4 కోట్ల 60 లక్షలతో నిర్మించ తలపెట్టిన హరిత హోటల్ నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తాతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.

అనంతరం మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ధర్మపురి లక్ష్మి నరసింహా స్వామి దేవాలయం, కోటిలింగాల వంటి పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు.

ఇప్పటికే ఈ ప్రాంతాలకు ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు, భక్తులు నిత్యం అధిక సంఖ్యలో వస్తున్నారని తెలిపారు. కోటి లింగాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామన్నారు.

అందులో భాగంగా కోటిలింగాల దేవస్థానంలో టూరిజం ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో శాతకర్ణి, పూలోమావి రెండు బోట్ల పర్యాటకుల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ కూసమల్ల లక్ష్మి లింగయ్య, సర్పంచ్ స్వరూప రాణి, ఎంపీటీసీ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సొంత పార్టీపై వీహెచ్ సంచలన వ్యాఖ్యలు.. రేవంత్ రెడ్డిపై ఘాటైన విమర్శలు

హైదరాబాద్ , జూన్ 3 కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిపై పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఆ పార్టీ సీనియర్ నాయకుడు వీ హనుమంత రావు విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నాయకుడు, ఎంపీ రేవంత్ రెడ్డిపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి పీసీసీ చీఫ్ పదవి ఎలా ఇస్తారంటూ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. అసలు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కమిటీ ఉందా.? లేదా.? అని ఆయన నిలదీశారు. తాను రేవంత్ రెడ్డిని తిట్టలేదని, రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు ఉన్నాయని మాత్రమే చెప్పానని అన్నారు. ఇవాళ నన్ను తిట్టారు.. రేపు ఇంకొకరిని తిడతారని పరోక్షంగా రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఎక్కువయ్యారని, కోవర్టులు ఉన్నన్ని రోజులు పార్టీ బాగుపడదని మండిపడ్డారు.

హైకమాండ్‌కు లేఖలు రాసిరాసి అలిసిపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పి చేసి ఉంటే చెప్పండి పార్టీ నుంచి తప్పుకుంట

నేటి బాలలే రేపటి బాధ్యతగల విశ్వ పౌరులు

(04 జూన్ 'అంతర్జాతీయ దురాక్రమణ బాధిత బాలల దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా బాలలకు కొన్ని నిర్దిష్టమైన హక్కులు ఉన్నాయి. లేత చిన్నారుల స్వేచ్ఛ మరియు హక్కులను కాలరాస్తూ మానసిక, శారీరక, లైంగిక, హింసాత్మక మరియు భావోద్వేగ దురాక్రమణలకు వ్యతిరేకంగా ఐరాస ప్రతి ఏటా 04 జూన్ రోజున 'అంతర్జాతీయ దురాక్రమణ బాధిత బాలల దినం' నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో బాలల స్వేచ్ఛ మరియు హక్కులకు భంగం కలిగిస్తూ, అమాయక బాలల మనసుల్ని తీవ్రంగా గాయపరచడం జరుగుతున్నదని గమనించిన ఐరాస, ఈ సమస్యలకు తగు సమాధానాలు వెతకడం జరుగుతున్నది. 19 ఆగష్టు 1982న జరిగిన ఐరాస అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధ దూకుడుతనానికి పాలస్తీనియన్ మరియు లెబనీస్ అమాయక బాలలు మానసిక, శారీరక మరియు భావోద్వేగ సంఘర్షణలకు లోనైనారని గుర్తించి, ప్రతి ఏటా 04 జూన్ రోజున ఈ దినాన్ని పాటించాలని నిర్ణయించారు.

యుద్ధాల్లో పిల్లలను చేర్చుకొనడం, లైంగిక వేదింపులు, బాలల అపహరణాలు, పాఠశాలలు / ఆసుపత్రుల వేదింపులు మరియు అమానవీయ చర్యలు లాంటి దురాక్రమణలు పిల్లల శారీరక మానసిక స్థితులపై చెరపలేని అపార వేదనలను మిగులుస్తున్నాయి. బాలల హక్కులను హరించడం అంటేనే భవిష్యత్ పౌరులను అణచి వేసినట్లుగా, భావి ప్రపంచ పౌరులను ప్రభావితం చేసినట్లుగా భావించాలి. యుద్ధాలు, స్థానిక సంఘర్షణలు లాంటివి ప్రపంచంలో ఏ మూలన జరిగినా బాలల హక్కులకు వ్యతిరేకంగా దురాక్రమణలకు లోనుకావడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల బాలలు దురాక్రమణలకు గురి అవుతున్నారని, వీరిలో 50 మిలియన్ల పిల్లలు ఇండ్లకు దూరంగా అనాధలుగా మారి పోయి పలు హింసాత్మక ఘటనల్ని అనుభవిస్తున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. వివిధ దేశాల్లో దాదాపు 200 మిలియన్ల పిల్లలు లైంగిక వేదింపులకు గురికావడం జరుగుతున్నది. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, చైనా, అర్జెంటీన, రష్యా, నైజీరియా మరియు ఇండోనేషియా దేశాల్లో బాలల హక్కులకు విఘాతం అధికంగా కలుగుతున్నదని, పిల్లలకు కనీస భద్రత కరువైందని తేలింది.

ఐరాస సమగ్రాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 వరకు పిల్లలపై జరిగే దుర్వినియోగ క్రియలు, దోపిడి, అక్రమ రవాణ, లైంగిక వేదింపులు లాంటి అంశాలకు చరమగీతం పాడాలని ఐరాస నిర్ణయించింది.

వివిధ రకాలైన దురాక్రమణలకు గురైన బాలలను పరిరక్షించే సంస్థలకు ప్రోత్సాహాన్నివ్వడం, అభాగ్య బాలల్ని అక్కున చేర్చుకోవడం, బాలల హక్కుల పరిరక్షణ సంస్థలకు ఆర్థిక చేయూత ఇవ్వడం, పిల్లల పట్ల జరిగే హింసాత్మక ఘటనలను వ్యతిరేకించడం, అనాథ పిల్లలకు ఆశ్రమం ఇవ్వడం లాంటి కార్యక్రమాలను ఈ రోజున చర్చించడం మరియు చేయూతనివ్వడం జరుగుతుంది. బాలలు అభాగ్య బలహీన బాధితులు కాదని, వారి సమగ్ర ఎదుగుదలకు ప్రేమ మరియు సంరక్షణ అవసరమని తెలుసుకోవాలి. స్వార్థ బుద్ధికి పరాకాష్ట బాలల హక్కులను ఉల్లంఘించడమే అని గుర్తుంచుకోవాలి. పిల్లలపై దురాక్రమణ ఘోర నేరమని గమనించాలి. శరీరంపై గాయాలు కాలంతో మానవచ్చు, కాని మనసులపై పడిన గాయాలు కనిపించకుండా దాగి ఉంటూ వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తాయని తెలుసుకోవాలి. బాలల హక్కులను హరించరాదని, అలాంటి ఘటనలు జరిగితే ప్రతిఘటించాలనే కనీస బాధ్యతగల పౌరులుగా ప్రవర్తిద్దాం. బాలల్ని భావి విశ్వ పౌరులుగా సంరక్షించుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పుట్టిన రోజున మానవత్వం చాటుకున్న హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 3: తన పుట్టిన రోజు సందర్భంగా మంత్రి హరీష్ రావు మానవత్వం చాటుకున్నారు. ఓ అనాథ బిడ్డతో పాటు ఆటో కార్మికుని కుటుంబానికి అండగా నిలిచారు. అనాథ బిడ్డకు డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేశారు. మృతి చెందిన ఆటో కార్మికుని కుటుంబానికి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.

తల్లిదండ్రులు లేని భాగ్య అనే అనాథను కొన్నేండ్ల క్రితం సిద్దిపేటలోని బాలసదనంలో హరీష్ రావు చేర్పించారు. నాటి నుంచి నేటి వరకు అన్ని తానై అండగా నిలిచారు హరీష్ రావు.

భాగ్య తన విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నది. గత ఏడాదే ఆమెకు పెళ్లి కూడా చేశారు మంత్రి. ఇవాళ తన పుట్టిన రోజు సందర్భంగా.. భాగ్యకు మంత్రి హరీష్ రావు కేసీఆర్ నగర్‌లో డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేశారు.

దానికి సంబంధించిన పత్రాలను కూడా అందించారు.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆటో డ్రైవర్ పిడిశెట్టి దురయ్య కుటుంబానికి అండగా నిలిచారు. ఆటో కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను దుర్గయ్య కుటుంబానికి హరీష్ రావు అందించారు. ఆటో డ్రైవర్లు ఆత్మవిశ్వాసంతో బతకాలన్న ఉద్దేశంతో.. తన ఇంటిని బ్యాంకులో తాకట్టు పెట్టి.. ఆటో కో ఆపరేటివ్ సొసైటీని హరీష్ రావు ఏర్పాటు చేశారు. ఆ సొసైటీ ద్వారా కార్మికులకు ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు.

ధరణి పోర్టల్ రైతులకు వరం : మంత్రి వేముల

నిజామాబాద్, జూన్ 3: ధరణి పోర్టల్ రైతులకు వరమని రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని వేల్పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి తన వ్యవసాయ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కోసం గురువారం ఆయన స్వయంగా వెళ్లారు. 15 నిమిషాల్లోనే మ్యుటేషన్ పూర్తి చేసి ఈ-పాస్ బుక్ అందించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందరి రైతులకు ఇలాగే జరుగుతుందా అని ఆరా తీసారు. ధరణి పోర్టల్ వల్ల రిజిస్ట్రేషన్ సులువైందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్ రైతులకు వరం లాంటిదన్నారు. ఇది ఒక సాహసోపేత చర్య. రైతులు తమ ఆత్మగా భావించే పంట భూములు కొనుక్కోవాలన్నా, అమ్ముకోవాలన్నా కొన్నవి తమ పేరుమీద మార్చుకోవాలన్నా గతంలో సంవత్సరాల తరబడి కాళ్లు అరిగేలా తిరిగిన రిజిస్ట్రేషన్ కాకపోయేది.

కానీ ఇప్పుడు ఈ ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల భూముల క్రయవిక్రయాలు 15 నిమిషాల్లో పూర్తవుతున్నాయి. అత్యంత పారదర్శకమైన ప్రక్రియ ఇదని ఆయన తెలిపారు. ఇట్లా దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేదు. రైతుల పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు మచ్చుతునక ఇది. దీనికి ప్రత్యక్ష సాక్షిని నేనే.

సాయిపేట శివారులో 2ఎకరాల 39 గుంటల భూమిని కొని ఇవాళ వేల్పూర్ మండల తహశీల్దార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కు వస్తే నాపేరుతో కూడిన ఈ-పాస్ బుక్ ను 15 నిమిషాల్లో అందజేశారు. నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సేవలు ఇట్లాగే రైతులందరికి అందాలి. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి తహశీల్దార్ కార్యాలయం పరిశీలించారు. రోజువారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వివరాలు ఆడిగితెలుసుకున్నారు .ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా మంత్రి భూమి రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఈ-పాస్ బుక్ అందుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం. జూన్ 3: వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను మంత్రి తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 94 మందికి గాను రూ.42.58 లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు రూ. 5.83 కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్‌లో అధికార మార్పు: ప్రధానమంత్రిగా బెన్నెట్

జెరూసలెం. జూన్ 3: ఇజ్రాయెల్లో అధికార మార్పిడికి రంగం సిద్ధమైంది. ఇజ్రాయెల్ తదుపరి ప్రధానమంత్రిగా నాఫ్తాలి బెన్నెట్ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిసారి సంకీర్ణ పాలన అధికారంలోకి వస్తుండటంతో 12 సంవత్సరాల బెంజమిన్ నెతన్యాహు పాలన ముగియనున్నది

నిన్న మొన్నటి వరకు బాంబులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్‌లో ప్రస్తుత రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. ప్రతిపక్ష రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు అవకాశం చిక్కింది. ఇజ్రాయెల్‌లో తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తున్నది. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. నాఫ్తాలి బెన్నెట్ ప్రధాని పీఠం అధిష్ఠిస్తారని అక్కడి రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. గత మార్చి నెలలో జరిగిన ఎన్నికల్లో బెంజమిన్ నెతన్యాహు పార్టీ 61 సీట్లతో అదిపెద్ద పార్టీగా అవతరించినా.. మెజార్టీ మార్కు 121 సీట్లు సాధించలేదు. దాంతో రెండో స్థానంలో ఉన్న పార్టీని, వారి మిత్రపక్షాలను ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా అధ్యక్షుడు రెవెన్ రివ్లిన్ ఆహ్వానించారు.

ఎనిమిది పార్టీల కూటమి

గడువు ముగియడానికి 38 నిమిషాల ముందు ప్రతిపక్ష నాయకుడు యెర్ లెపిడ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎనిమిది ప్రతిపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడినట్లు చెప్పారు. ఈ కూటమిపై ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరు పార్టీల నాయకులు ప్రధాని అవుతారు. మితవాద యమినా పార్టీ నాయకుడు నాఫ్తాలి బెన్నెట్ ప్రధానిగా మొదట ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెన్నెట్ 2023 వరకు ప్రధాని పదవిలో కొనసాగుతారు. అనంతరం యేష్ అతిద్ పార్టీకి చెందిన యెర్ లెపిడ్ ప్రధాని అవుతారు.

రెండేండ్లలో ఇప్పటివరకు 4 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే.. 5 వ సారి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. గత రెండేండ్లుగా ఇక్కడ రాజకీయ అస్థిరత ఉన్నది. గాజాలో వివాదం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ఆలస్యం అయింది.

చిక్కుల్లో పడ్డ బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్

న్యూఢిల్లీ, జూన్ 3మాజీ క్రికెటర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ ఢిల్లీలో కరోనా రోగులకు ఫాబీఫ్లూ ట్యాబ్లెట్లను పంచిన విషయం తెలిసిందే. దీనిపై దాఖలైన పిటిషన్‌లో డ్రగ్ కంట్రోలర్ విచారణ చేపట్టింది. గౌతం గంభీర్ ఫౌండేషన్ మత్రం అక్రమ రీతిలో ఫాబీఫ్లూ ట్యాబ్లెట్లను నిల్వ చేసిందని, ఈ కేసులో గంభీర్ ఫౌండేషన్ దోషిగా తేలినట్లు ఢిల్లీ హైకోర్టుకు ఆ రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ శాఖ పేర్కొన్నది. డ్రగ్ కంట్రోలర్ తరపున అడ్వకేట్ నందితా రావు వాదించారు. డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ యాక్ట్ కింద గంభీర్ ఫౌండేషన్ నేరం చేసినట్లు అడ్వకేట్ తెలిపారు. ఇదే యాక్ట్ ప్రకారం ఆప్ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ కూడా దోషిగా తేలినట్లు ఆమె తెలిపారు. దోషిగా తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు డీజీసీఐని ఆదేశించింది. ఈ కేసులో మళ్లీ జూలై 29న విచారణ జరగనుంది

దేశంలో ఎనిమిది ఫ్లయింగ్ ట్రైనింగ్ అకాడమీలు...

న్యూఢిల్లీ, జూన్ 3దేశంలో త్వరలో 8 ఫ్లయింగ్ ట్రైనింగ్ అకాడమీలు ఏర్పాటు కానున్నాయి. ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్(ఎఫ్టీఓ)లను ఏర్పాటు చేయడానికి భారత విమానాశ్రయాల సంస్థ(ఏఏఐ) అమలుచేస్తున్న విధానాలను సరళీకృతం చేయడంతో నూతన ఫ్లయింగ్ ట్రైనింగ్ అకాడమీలు ఏర్పాటుకానున్నాయి. ఈ అకాడమీలు బెలగావి, జల్గావ్, కలబురగి, ఖాజురాహో, లీలబరి లలో ఏర్పాటు కానున్నాయి. విమానాలను నడపడంలో శిక్షణ ఇచ్చే రంగంలో ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టి ,శిక్షణ కోసం భారత క్యాడెట్లు విదేశాలకు వెళ్లకుండా చూడడానికి ఈ ఫ్లయింగ్ ట్రైనింగ్ అకాడమీలు దోహదపడతాయి. పొరుగు దేశాలకు చెందిన క్యాడెట్లకు కూడా వీటిలో శిక్షణ ఇవ్వనున్నారు.

కోవిడ్-19 సెకండ్ వేవ్ రూపంలో ఎదురైన సమస్యలను అధిగమించి ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ల ఏర్పాటుకు సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియను భారత విమానాశ్రయాల సంస్థ(ఏఏఐ) పూర్తి చేసి ఐదు విమానాశ్రయాలను ఎంపిక చేసింది. ఈ ఐదు విమానాశ్రయాలలో వాతావరణ, సివిల్, మిలిటరీ ఎయిర్ ట్రాఫిక్ పరంగా అంతరాయాలు తక్కువగా ఉంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ట్రైనింగ్ అకాడమీల ఏర్పాటుకు వీటిని ఎంపిక చేశారు. ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో భాగంగా విమానాలను నడపడంలో శిక్షణ ఇచ్చే రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఈ నిర్ణయం తోడ్పడుతుంది.

ట్రైనింగ్ అకాడమీల ఏర్పాటుకు భారత విమానాశ్రయాల సంస్థ(ఏఏఐ) 2020 నవంబర్ లో దరఖాస్తులను ఆహ్వానించింది. వీటిలో ఎంపిక చేసిన ఆసియా-పసిఫిక్, జెట్‌సర్వ్, రెడ్‌బర్డ్, సామ్‌వర్గనే , స్కైనెక్స్ లకు అనుమతులు మంజూరు చేస్తూ 2021 మేలో ఉత్తర్వులు వెలువడ్డాయి. విమానయాన భద్రతా అంశాలు, నియంత్రణ వ్యవస్థలు, విమానంలో పైలట్లకు శిక్షణ ఇచ్చే రంగంలో అనుభవం, పరికరాల లభ్యత, శిక్షకులు మొదలైన అంశాల ఆధారంగా ఈ సంస్థలను ఎంపిక చేయడం జరిగింది. శిక్షణా రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో వార్షిక అద్దెను 15 లక్షలకు తగ్గించడమే కాకుండా విమానాశ్రయాలకు చెలించవలసి ఉన్న రాయల్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది.

జీఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయానికి గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ గుర్తింపు

హైదరాబాద్ , జూన్ 3 హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోమారు గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ గుర్తింపు లభించింది. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్(ఉఊఎంఐ)కు ప్రతిష్టాత్మక ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) ఆసియా-పసిఫిక్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నైజేషన్ 2021 విభాగం కింద ఏడాదికి 25 మిలియన్ ప్రయాణికుల కేటగిరిలో గోల్డ్ రికగ్నైజేషన్ దక్కింది. సమర్థవంతమైన ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కు గాను గ్లోబల్ ప్యానెల్ ఈ అవార్డును ప్రకటించింది. ఉఊఎంఐ ఈ అవార్డును అందుకోవడం ఇది వరుసగా నాలుగవసారి. ఏసీఐ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నైజేషన్ కార్యక్రమం పర్యావరణంపై విమానయాన పరిశ్రమ ప్రభావాన్ని తగ్గించడానికి అదేవిధంగా అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు, పర్యావరణ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహిస్తుంది. ఉఊఎంఐ సీఈవో ప్రదీప్ పానికర్ మాట్లాడుతూ.. స్థిరమైన, సుస్థిర విమానాశ్రయ కార్యకలాపాలను తమ వ్యాపారంలో అంతర్భాగంగా భావిస్తామన్నారు. పర్యావరణ అనుకూలమైన రీతిలో కార్యకలాపాలను నిర్వహించేందుకు తాము ఎల్లప్పుడు కట్టుబడి ఉంటామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

జూన్ 4 నుంచి సగం జిల్లాల్లో లాక్‌డౌన్ ఎత్తివేత

ముంబై,జూన్ 3: కరోనా రోజువారీ పాజిటివ్ కేసులు తగ్గుముఖం పట్టడంతో మహారాష్ట్ర ప్రభుత్వం గురువారం ఐదు దశల్లో చేపట్టే అన్ లాక్ ప్రక్రియను ప్రకటించింది. రాష్ట్రంలోని 36 జిల్లాల్లో 18 జిల్లాల్లో ఈనెల 4 నుంచి లాక్‌డౌన్ నియంత్రణలను ఎత్తివేయనున్నట్టు తెలిపింది. జిల్లాల్లో పాజిటివిటీ రేటు, ఆక్సిజన్ పడకల ఆక్యుపెన్సీ పరిస్థితి ఆధారంగా మహారాష్ట్ర ప్రభుత్వం అన్ లాక్ ప్రక్రియను అమలు చేయనుంది. తక్కువ పాజిటివిటీ రేటు నమోదైన జిల్లాల్లో నియంత్రణలను ఎత్తివేస్తామని మంత్రి విజయ్ వడెతివార్ పేర్కొన్నారు. ఇక మహారాష్ట్రలో తాజాగా 15,169 పాజిటివ్ కేసులు నమోదవగా రికవరీ రేటు 94.54 శాతానికి పెరిగింది. మరణాల రేటు 1.67 శాతంగా ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం - రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

సంగారెడ్డి, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్నింటా అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. సమీకృత కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అద్భుత ప్రగతి తో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు . రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అయిందన్నారు. రైతులకు సాగునీరు, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరూ సంతోషంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు లోటు విద్యుత్తు తో ఉన్న రాష్ట్రం ప్రస్తుతం విద్యుత్తు సర్ ప్లస్ లో ఉందన్నారు. లా అండ్ ఆర్డర్ లో తెలంగాణ పోలీస్ దేశంలో నెంబర్ వన్ గా ఉందన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రాష్ట్రంలో మరణాల రేటు తక్కువగా ఉందని, రికవరీ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న జిల్లాలను ఏర్పాటు చేయడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని అన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం పరుగులిడుతుందన్నారు. ప్రజల సంక్షేమానికి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మంత్రి అన్నారు. కరోనా మహమ్మారిని కట్టడి చేయడంలో ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. అంతకుముందు పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందించిన పోలీస్ శాఖ అధికారులు నలుగురికి సేవా పథకాలను అందించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంత్రితో పాటు ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి,అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డి సి ఎం ఎస్ చైర్మన్ శివ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ శాసనసభ్యులు చింతా ప్రభాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు -వేములవాడ డిఎస్పి చంద్రకాంత్

రాజన్న సిరిసిల్ల, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): అమాయక రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, నాసిరకం పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి చంద్రకాంత్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం వేములవాడ డీఎస్పీచంద్రకాంత్ , చందుర్తి సిఐ శ్రీ లత ,మండల వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ చేశారు .అనంతరం బీఎస్పీ చంద్రకాంత్ మాట్లాడుతూనకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహా మేరకు రైతులు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో పోలీసు లు ఎప్పటికప్పుడు నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెడుతున్నామన్నారు.. రైతులు మాత్రం లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ఈ తనిఖీల్లో డీఎస్పీ వెంట సీఐ శ్రీలత, ఎస్ఐ సునీల్, మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు..

జిల్లాలో లాక్ డౌన్ కఠినంగా అమలు చేస్తున్నాం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

-జిల్లా కేంద్రంలో లాక్ డౌన్ అమలు తీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): జిల్లాల్లో లాక్ డౌన్ లో కఠినంగా అమలు పరుస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లాక్ డౌన్ సందర్భంగా వాహనాల తనిఖీ నిర్వహించి లాక్ డౌన్ అమలును, జిల్లా ఎస్పీ పరిశీలించారు. లాక్ డౌన్ ను పటిష్టంగా అమలు చేయాలని, విధుల నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమధ్యాహ్నం ఒంటి గంటల వరకు దుకాణ సముదాయాలు,షాప్స్ మూసివేయాలి అని అన్నారు. ఒకటి తరువాత తెరచి ఉన్న దుకాణాలు,షాప్స్ ను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. రెండు గంటల తర్వాత ఎలాంటి పాస్ లు లేకుండా అనవసరంగా బయటకు వచ్చే వాహనాలపై కఠినంగా వ్యవహరించి సదరు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది అన్నారు

ఇప్పటి వారికి జిల్లలో లాక్ డౌన్ నిబంధనలు ఉల్లగించిన 102 ఎఫ్ ఐ ఆర్ ఎస్ పెట్టి కేసులు458 ,డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆక్ట్ 51బి కింద 4423 కేసులు,మాస్క్ లు దరించని 302 మంది పై కేసులు మొత్తంగా 4725 కేసులు నమోదు చేసి 47,25,000 ఫైన్ అమౌంట్ ను వేయడం జరిగింది. 443వాహనాలు సీజ్ చేయడం జరిగింది మరియు నిబంధనలకు విరుద్ధంగా లాక్ డౌన్ సమయంలో తెరచి ఉంచిన 80 షాప్స్ సీజ్ చేయడం జరిగింది.. అనవసరంగా వాహనాలపై తిరుగుతూ లాక్ డౌన్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రజల రక్షణ కోసమే లాక్ డౌన్ అమలు చేయడం జరుగుతున్నది. ప్రజలు అనవసరంగా రోడ్లపైకి వచ్చి ఇబ్బందులకు గురి కాకూడదు అని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ ,సి.లు అనిల్ కుమార్,ఎస్.ఐ సుధాకర్, ట్రెని ఎస్.ఐ లు సంధ్య,అపూర్వ సిబ్బంది పాల్గొన్నారు...

మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ

-17 రోజుల నుండి నిరాటంకంగా కొనసాగుతున్న భోజనం పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 3(నేటినిజం ప్రతినిధి): మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ లో ఐసోలేషన్లో చికిత్సపొందుతున్న కరోనా బాధితులకు గత 17 రోజుల నుంచి నిరాటంకంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రి భోజన పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తెలిపారు.

ఒక టీమ్ గా ఏర్పడి ఐసోలేషన్లో ఉన్న కరోనా బాధితులకు, చికిత్స అందిస్త